# ముద్దీ!/పామా

వెన్నెల చిందాల్సిన చంద్రుడు కన్నంలో పీతలా వున్నాడు. అందంగా వుండాల్సిన రాత్రి అడుక్కునే తాతలా వున్నాది.

యెక్కడ కిరా చంద్రం బయల్దేరేవీవేళపుడని అడగలేదు చంద్రం అమ్మ. బయల్దేరినపుడు యెక్కడికనడిగితే బయల్దేరిన పని సవ్యంగా జరగదని యెందరికో వున్న నమ్మకం ఆ యింట్లో అందికీ వున్నాది.

బయటికి వెళ్ళేటప్పుడెక్కడికనడిగితే మంచి జరగదంటాడు చంద్రం నాన్న. యేది మంచి యెవరికి మంచి అనే విషయంలో అభిప్రాయ భేదాలుండొచ్చుగాక. నోటితో వెయ్యని ప్రశ్నని కళ్ళలో కదిలించింది చంద్రం అమ్మ నిద్రకి వుపక్రమించేముందు గోడకి వేలాడుతున్న దేవుడి పటంకి దణ్ణం పెట్టుకుంటూ.

"నో ఫ్రేండ్ పెళ్ళుందమ్మా వెళ్తున్నాను పెళ్ళయి పోగానే వొచ్చేస్తాను" అన్నాడు చంద్రం వొక్క క్షణం నేలమీద, యింకోక్షణం గోడ మీద చూపుసారించి. అలా సారించిన చూపుగల చంద్రం రాసుకున్న పౌడరు మెరుపు అతని ముఖమంతా దీపించింది. పూషుకున్న అత్తరు వాసన గదినిండా వ్యాపించింది.

అమ్మ కళ్ళు మూసుకుని చేతులు జోడించి ధ్యానంలో పడ్డాది. చంద్రం ఘుమఘుమా గబగబా మెట్లు దిగి వీధిని పడ్డాడు.

చలికొరికే శీతాకాలం మలివెచ్చని చెలి కౌగిలి తల్చుకుంటూ చిరు చెమటలు పట్టి నెమ్మదిగా నడుస్తున్నాడు. చేతులు రెండూ చెప్పకుండానే పంట్లం జేబుల్లో దూరేయి.

యింకానయం, దేవుడికి దణ్ణం పెట్టుకొంటోందిగా బట్టి సరిపోయింది గాని లేకపోతే ప్రశ్నల పరంపరతో చంపేది అమ్మ. యీలోగా నాన్నగారొస్తే అంతే సంగతులు రెడ్డొచ్చె మొదలాడమన్నట్టు తెల్లారిపోయేది.

మెదడులో వలయాలుగా కోరికల పురుగు దొలుస్తున్నాది. మనసులో భయ సంశయాల కురుపు సలుపుతున్నాది. వొంకర్లు తిరిగి సాగుతున్న వీధి మెలికలు తిరిగి పాకుతున్న పాంలా వున్నాది.

అమ్మకి పుణ్యం కావాలి. పూజలూ పునస్కారాలూ బాగుండే యీ పద ప్రయోగం అందుకే పుణ్యం పోగు చేసుకోడానికి. పుణ్యం చేసుకుంటే పాపాలు పోతాయట. అమ్మేం పాపాలు చేసిందోమరి ఛఛ వెధవాలోచన్లు... పుణ్యం చేసుకున్నవాళ్ళు స్వర్గం కెళ్తారట. అక్కడ రంభా వూర్వశీ వగైరావగైరా అప్సరసల పొందు సుఖంగా...అప్సరసల్ని అమ్మేం చేసుకుంటుందో...ఛ వెధవ బుద్ధి మళ్ళీ అటే లాగుతుందే...నాన్నకి స్వర్గం కావాలో వొద్దో...పుణ్యావొస్తుందో లేదోగాని దణ్ణం మాత్రం పెడతాడు దేవుడికి పుణ్యం సంగతి దేవుడికెరుకగాని దండిగా డబ్బు కావాలి నాన్నకి యింకో మేడ కట్టాలని తాపత్రయం. యీభైవేలన్నా రాలకుండా పెళ్ళి చెయ్యట్ట నాకు. సరే కానియ్ రానియ్ రానియ్ కట్నమూ పెళ్ళామూ పెళ్ళాం పెళ్ళాంతో కట్నం మనకే కాదా దక్కేది. పెళ్ళయ్యే దెప్పుడో? పెళ్ళాం మొచ్చేదెప్పుడో? యీ తాపం తీరేదెప్పుడో? తీట తీరా లంటే పెళ్ళే అవ్వాలా? పెళ్ళామే రావాలా? అంటాడు సుబ్బిగాడు. అలాగని రూపాయి పాపాయి దగ్గిరిగ్గాని పోయేవ్రోయ్ జాగర్త అన్నాడు. యిలాంటి విషయాలు సుబ్బిగాడికి కొట్టిన పిండి.

రూపాయి గుంట రొచ్చుగుంట..

గోతికీ నాతికీ గుంటే గుంట.

యేమిటో భాష మహత్యం ముందు మాటపుట్టి తర్వాత అర్థం పుడుతుందో, అర్థం ముందు పుట్టి మాట తర్వాత పుడుతుందో. గుంట గుంటముండ లంజ లమ్డిరండ గుడిసేటిది పడుచుకునేది పడుపుక...

పడుపు కత్తె రాక్షస రతిలో అర్థనిమీలిత నేత్రాల బాధల పాటల పల్లవి అన్నాట్ట యెవడో కవి. రమాగాడు చెప్పేడు. యెవడో యేవిటి రమాగాడు చెప్పేడంటే శ్రీశ్రీయే అయ్యుంటాడు. వాడి మొహం...యెవడిది శ్రీశ్రీదా రమాగాడిదా...గాడిద...

మగ గాడిదెందుకో అలా బాదుకుంటుంది పొట్టకేసి...యెవడయినా జువాల్జీ గాడిదనడగాలి.

చీకట్లో చలిగాలి అస్థి సంధుల్ని అదరగొడ్తున్నాది. దీప స్తంభం కింద ఆగేడు. ఆ స్తంభానికి అటూ ఇటూ వెలుగుతున్న కాపర్ వేపర్ దీపాలు రెండూ శిలువకొట్టిన చేతుల్లా వున్నాయి. వాటి వెలుగు నేలని తడిపే నెత్తురులా వున్నాది.

చలి...చలి...వెన్నులోంచి పొడుస్తూంది. చలి బనీను...కనీసం మఫ్లర్ తెచ్చుకుమంటే బావుణ్ణు...

లేవుగాని అముందువున్నయన్నాట్ట వెనకటికి మఫ్లు మనక్కనబడరు బహుశా మఫ్టీలో తిరుగుతారు కాబోలు...రిక్షాలో వెళ్తే బావుండేదేమో. వొద్దు యెక్కడికో చెప్పాలి రిక్షావాడికి. చెప్పకపోయినా తెల్సిపోతుంది. వెధవలకి యెవడికీ తెలీకూడదు. వొక్కడికే తెలిస్తే రహస్యం, ఇద్దరికయితే వార్తే...వెల్లమా మాడ్డమా వెంకటేశ్వరా యిలాంటి విషయాల్లో వెంక టేశ్వర స్వామికంటే వేణుగోపాలుడు బెస్ట్. యేరా యింతకీ దాన్ని క్రిష్ణ కిష్ణ అన్నావా లేదా అంటున్నాడు మొన్నెవడో కోడ్ బావుంది. వెళ్తావా యింటికి తిరిగి

అబూ అబ్రహాం ఎంపిక చేసిన కార్టూను.



పోతావా. పోతాను ముందుకే పోతాను.

పైకి మూసేదు వెవుల దగ్గిర కాలర్ సర్దుకుంటూ దీపస్తంభం దీపాలు రెండూ రవికను చీలుస్తున్న రాక్షస స్తనాల్లా వున్నాయి.

మొదటాటొదిల్నట్టున్నారు. జనం గుంపులు గుంపులుగా మందలు మందలుగా వొందలు వొందలు జంటలు జంటలు నేను మాత్రం వొంటరి...యీ



పిల్లెవత్తో...పిల్లో పిల్లలతల్లో జారిపోతున్న పైటలోంచి యెత్తుగా వుబ్బుగా పిట పిట లాడుత్తోంది. యెందుకో అంత ఆకర్షణ మాంసం ముద్దలకి. ముద్దలకా ముద్దు ... మధ్య పల్లపు లోయకా...

పద్నాల్గో యేట్నించీ పద్దెనిమిద్దాకా ఆడదాని అందాల్ని


మొహంలోనే వెతుక్కుంటాడు మగాడు. ఆ వయసు దాటితే అందాలకి అర్థాలూ కొలతలూ అవి దాగుండే చోట్లూ వేరే వుంటాయి.

మొహాల అందాలు మూసే వయసుని మూడేళ్ళ క్రితమే దాటిన వంద్రం వడివడిగా వొళ్ళంతా వేడి వేడిగా నడుస్తున్నాడు.

హైదరాబాద్లో గానా బజానాలుంటాయుట కేబరేలు బొంబాయిలో రెడ్లయిట్ స్ట్రీట్...యిక్కడంతా యెడారి...వారి అద్భుత ఉత్పత్తి టు-ఇన్-వన్ టేప్ రికార్డర్ కం ట్రాన్సిస్టర్ టు ఇన్ వన్

టు యిన్ వన్‌కి వొక్క మాటలో మంచి యెక్జాంపిల్ చెప్పండ్రా మాద్దాం సుబ్బిగాడిచ్చిన సమస్య సామాన్యంగా వుండదు. యేదో మెరి ఆశీర్వాదంగాడికి అంత బుర్రలేదు. అందులోనూ తొందర. వెధవ టేప్ రికార్డర్ కం ట్రాన్సిస్టర్...నీ సిస్టరేంకాదూ! సుబ్బిగాడి నోటికి యెంతమాటొస్తే అంత మాటా ఛప్ నోర్ముయ్...యెందుకురా గింజుకుంటావ్. నీకు సిస్టర్స్ లేరుగా. అయితే మాత్రం వాదన సాగేదే రమాగాడు అడ్డుపడి అసల్సంగజెప్పనేసరికి వెధవలేదీ ఆలోచించరు, పయిగా పౌరుషాలు మాత్రం మాలావు బ్రాపియర్‌రా గాడిదల్లారా బ్రా

బ్రా యు యిన్ వన్ [illegible] యు యిన్ వన్ [illegible] బంతులు...[illegible] యింతుం




బంతులూ...బంతులా కంతులా అవంటే యెందుకింత యిది రెణ్ణెల్లకితం వరకూ ఆ యిది యింత యిదిగా లేదు. పార్వతి ముందుకి వొంగి దగ్గిరగా చూపించే... చూపించిందా? చూసేను [illegible]...అదే దృష్టి అక్కడ వేలాడేవే కళ్ళలో [illegible] అదే దృష్టి. అవే పాం

మనిషిని చూసినా, పని మనిషిని చూసినా పదేళ్ళ పిల్ల మంచి పండు ముసలిదాని...పార్వతి...మొగుడేం సుఖపెడ్తాడో ఆరి పోయిన కొరకంచులాగ అవతారం వాడూ...తనంటే మోజేమో...తమ్ముడూ అంటుంది యిద్దరు పిల్లల తల్లి...అయితే మాత్రం ఆ చూపులు ఆ చూపించే...వూరికినే సర్దాగానా...

ఆ వేళనుంచీ చంద్రం కాలుతున్న కట్టెలా కరుగుతున్న లావాలా వున్నాడు. కదిలిన తేనె పట్టులా వున్నాడు. కడలి తరంగంలాగా కాటేసే కాల సర్పంలాగా వున్నాడు. సుబ్బిగాడేవన్నాడేవన్నాడు. సూత్రాలు చెప్పేడు, శాస్త్రాలు విప్పేడు, లాగించెయ్‌రా నాయ్‌నా లాగించెయ్ షేక్స్‌పియరేవన్నాడు ట్రై యండ్ ట్రై అన్లేదురా...అత్తమ్మడంటే తమ్ముడైపోతావా, అది నీ అప్పయి పోతుందా...పాపంరా వెధవా పాపంరా దుర్మార్గం వెధవా...పాపం కాదురా నిన్ను భయపెట్టేదీ అత్తంతుందని భయం పాపం తల్చే మంచోడివయితే యీ సంగతే యెత్తవ్‌రా నాయ్‌నా నోర్మూసుక్కూచునే వాడివే. అదొప్పకుంటే యెవ్వడికీ తెలీకుండా యెక్కేస్తే వాడివి. అప్పుడు యీ పాపాలు, తల్చడాలు తమ్ముడి వర్సలూ తప్పొప్పలూ మంచి తనాలు గుర్తురావ్‌రా... [illegible] మంచిమనసులో వుండాలా మాటల్లో కాదు చేతల్లో



చూపించాలి. దొంగ పిరికి గాడిదా. ఆగలేవూ ధైర్యం లేదు. వో పన్చెయ్ సుబ్బరంగా కంపెనీకి పో. నీకు తెలీదుగా నన్నడుగు చెప్తాను. కక్కుర్తిపడి కానీ ముండకి పోయేవ్. అంతా రొచ్చే. అంటుకుంటే అశ్వినీ దేవతలు కూడా ఆర్పలేరు. అంచేత...యెంత వుపన్యాసవిచ్చేడు అంట్ల వెధవ వూదరగొట్టేసేడు కంపినీలు పేర్లు ప్రదేశాలు రేట్లు...నీతి బోధలు చేసే వెధవల్తేగాని యీతి బాధలు తీర్చేవాళ్ళేడనేడ్చిపోతావని చెప్తున్నా...రాజకీయాలకీ రంకు వేషాలకీ తేడాయేం...

నడుస్తున్నాడు యెదురుగ విశాలమయిన భవనాన్ని చూస్తూ. అది వెన్నెల్లో వెండి ముద్దలా వున్నాది. యెండల్లో పాలతో రంగరించిన బంగారు కొండలా వుంటాది. చీకట్లో పసుపు రాసుకున్న పెళ్ళికూతుర్లా వుంటాది. అది తామరాకు మీద పనస తొనలా వున్నాది. వెండి పళ్ళెంలో కోడిగుడ్డు సొనలా వున్నాది.

యింత కొంపేం జేసుకుంటాడో వీడు. ప్రఖ్యాత ప్రజానాయకుడు. యే యెండకాగొడుగు. యెక్కడ పదవుంటే అక్కడ పదవీ వ్యామోహమే ప్రజాసేవ...

వ్యామోహం లేదంటావా. బుద్ధి మంతుల్లా మిగిలిపో నిన్నేవయినా అంటే సుబ్బిగా అని పేరెట్టి పిలవొద్దు. నన్ను. గో యె హెడ్ మై బాయ్ రాముడు, మంచి బాలుడు...

అవును అలాగే వుంటా న్నా చూస్తుండు.

అన్నాడే గాని ఆ క్షణం నించీ అదే యావ. ఆ రేటు ..ఆ ఫీట్లు...ఆ సుఖాలు...సుందర స్వప్నాలు. నడుస్తున్నాడు మేడల్నీ యిళ్ళనీ మోటారు బళ్ళనీ చూస్తూ. యీ బోర్డేదో కొత్తగా...ఆయుర్వేదాచార్య భిషగర్య...గర్య కాదు గ్వర. భిషగ్వర ఆడవైద్యుల్నేవంటారో భిషగ్వధు అంటారేమో! మరి ఆచార్యకిస్త్రీ లింగంర్యిణి అంటారా! భిషగ్వర భిషగ్వర కామ దాహాని దాహమా తాపమా... యేదో వొకటి కామం ముఖ్యం...అది తీరడం మరీ ముఖ్యం కామ దాహానికే మయినా మందున్నదా...చెప్పవోయీ భిషక్ సుఖాల తీరమూ యింకెంత దూరమూ...హమ్మయ్య దగ్గిర పడ్డాం. పడ్డావంటే చెడ్డవే అన్నా డెవరోగాని. ధైర్యే సాహసే లక్ష్మీ యుద్ధానికి సిద్ధం. సంకుల సమరం. చంకలో క్షవరం యేది ఖాయం, తిరపతి క్షవరమః తిరనాళ్ళ సరసమా

కొడవలి లాంటి మలుపు తిరిగి చెట్లకింద చీకట్లో నడుస్తున్నాడు.

బాబ్బాబు రా...న్నాయిన్నాయిన వొక్క పావలియ్యి సాలు, సోడన్నా తాగుతాను. నీ డబ్బుకేందో కాలేదు నీ పావలాకేం పర్వాలేదు. యీ సత్తులు దెగ్గిర తొంగుంటే సొర్గవని నువ్వే అంటావానాక. దా మరి పావల సాల్లే యెక్కువొద్దు. చంద్రం ఆగి చూసేడు. అక్కడ రోడ్డు కవతలివార ఆగిన లారి దగ్గిర వో డ్రైవర్‌తో ఆడది. ఆ లారీ అడవిలో గోతిలో దిగబడ్డ యేనుగులా వున్నాది.

ఆ ఆడ మనిషి చచ్చిపోయిన పీనుగులా వున్నాది. దాని వొంటిమీది యెర్ర చీరా యెర్ర రైకా. రాత్రికి పూసిన రక్తంలా వున్నాయి. ఆ తల్లో తురిమిన పిచ్చి పూలు వెక్కికి పట్టిన చెదల్లా వున్నాయి.

ఆ కాకీ గుడ్డల డ్రైవరు కాల్చిన యినప కడ్డీలా వున్నాడు.

రా బాబు రా, వొక్క పావలియ్యి సాలు. యెక్కడికో యెల్లక్కర్నేదు. అక్కడే జాలిగా చూసింది గుంటలు పడ్డ ఆ కళ్ళు గుడ్డి దీపాల్లా వున్నాయి. ఆ దీపాల జాలి జాలి చూపులు లోకం చేసుకున్న పాపాల్లా వున్నాయి.

అక్కడే వున్న అయిదారు గుడిసెలు విసిరేసిన కోడిగుడ్డు డొలకల్లా వున్నాయి. నాచుపట్టిన సరస్సుల్లా వున్నాయి.

అక్కడప్పుడు

వల్లగాల్లూ పిల్లయేర్లూ చంద్ర శిలలూ యింద్ర భవనాలూ చందన గంధాలూ చంచల చకోరాకులూ ప్రేయసీ ప్రియుల వలపుల తలపుల మీద తాజుగా మోజుగా వెలిగే నెలరేడు. దిక్కుమాలిన వాళ్ళూ బక్క లంజలూ పూరి గుడిసెలూ గుడిసేటి ముండలూ తిరిగే చోట నా వెన్నెలలు వెదజల్లుతానా అనుకుని మబ్బు తెరల మధ్య మరుగయిపోయేడు.

"రా బాబూ...వొక్క పావ..."

"స్పే న్నియ్యమ్మ యేటే సొద వొద్దు మొర్రొంటే గంటనించీ సతాయిస్తన్నావ్. పది రూపాయిల కాడ మొదలెట్టి పావలాకాడికొచ్చేవ్ యేద్పే స్తావే పావలిచ్చుకుని లంజ..."

"సోడ తాగుతాను బాబూ దావతేత్తంది"

"దొరసాని‌దావతేస్తే సోడా తాగు దా. సారా వొద్దా, యెల్లెల్లు నీల్తాగి సల్లగ తొంగో సోడా తాగుద్దట స్సోడా"

"బాబ్బాబలగవక బాబూ దావత బాబో కడుపు ల్నొప్పి"

"పీకల మొయ్యా మేసేవేంటే లేపోతే కడుపు నెప్పెందుకొస్తాదే"

లేదు బాబోయ్ లేదు, లేత్తండ్రీ లేదు. ముద్ద మొగం జూసి మూడ్రోలయినాది. మెతుకు ముట్టుకుని మూడ్రోలెల్నాయి. ఆకలి బాబూ సంపుతన్నాది. అయ్యాల్నించేటి తిన్లేదు బాబూ, యేటీ తిన్లేదు. పొద్ద నంగ యియ్యేల యిన్ని టీనీల్లు తాగేను. అంతేనయ్యా ఆకల్నెప్పి తండ్రీ కడుపుల పోట్లు..."




## రోషన్‌సింగ్

"ఈ వారంలోనే నన్ను ఉరి తీస్తారు. ఈ లోగా భగవంతుడు నాలో జాతీయ భావాన్నీ, దేశభక్తినీ ఇంకా పెంపొందించాలని ప్రార్థిస్తున్నాను. నా మృత్యువుపట్ల ఎవరూ, ఎలాంటి విచారాన్నీ వ్యక్తం చెయ్యరాదు. నాచావులో ఎలాంటి ప్రత్యేకత లేదు. నాలాగే ఎందరో వీరులు దేశం కోసం ప్రాణాలర్పించారు. ఇంకా ఎందరో అర్పించనున్నారు—"

"నేను నా భార్యా బిడ్డలకు దూరమై రెండు సంవత్సరాలు దాటింది. నా ఈ జైలు జీవితంలో భగవధ్యానంతో నా భార్యా బిడ్డలపైని మోహానికి, ప్రేమ బంధాలకు ఎప్పుడో దూరమయ్యాను—"

1925లో రోషన్‌సింగ్ అనే స్వాతంత్ర్య సమరయోధుడు జాతీయోద్యమంలో పాల్గొన్నందుకు బ్రిటిష్ ప్రభుత్వం అతన్ని బంధించి జైల్లో పెట్టింది. జైల్లో వున్నప్పుడు అతను తన స్నేహితునికి రాసిన లేఖ ఇది.

ఈ దేశభక్తుడు జైల్లో వున్నంతకాలం సాత్విక జీవితాన్ని గడిపాడు. జైల్లో ప్రార్థనా గీతాలు పాడుతూ, భగవద్గీత చదువుతూ కాలం గడిపేవాడు. జైల్లోనే చదువు నేర్చుకున్నాడు. ఎన్నో గ్రంథాలను చదివేశాడు.

ఈ సందర్భంలో అతని స్నేహితుడొకసారి ఇలా అన్నాడు—

"ఉరికంబం ఎక్కేవానికి నీకీ చదువెందుకు?"

అందుకతను ఎంతమాత్రం నిరుత్సాహపడలేదు. ఒక చిరునవ్వు మాత్రం చిందించాడు. అదే అతనికి సమాధానం.

ఉరి తీసే రోజున ఆజ్ఞరాకముందే అతను సిద్ధంగా వున్నాడు. జైలర్లు అతన్ని పిలువగానే భగవద్గీత చేతబట్టి చిరునవ్వుతో ముందుకు నడిచాడు. ఉరికంబమెక్కి "వందేమాతరం" గీతం ఆలాపించాడు. చివరి శ్వాసను విడిచాడు.

ఈ స్వాతంత్ర్య సమరయోధుడ్ని 1927 డిసెంబర్ 19న, అలహాబాద్ జైల్లో ఉరితీశారు.

—ఎ. పండరినాథ్

"ఆకలేస్తే రోకలి మింగెహె నన్ను పంపక యింకోన్ణి వణ్ణయిన సూసుకో యెల్లు"

"అలాగవక ... కు బాబూ రా నాయ్‌నాపావల్పాలు. పుత్తిపున్నేవికడ్గలేదు రా బాబూ రా అల్లా గుడిసే. బాబూ వొక్క పావలియ్యి. సోడ తాగతాను. మూ(డో లయి ముద్ద లేదు. మూ(డోలయి మెతుకు లేదు. వొక్క బేరవయినా రాలేదు. కడుపులవెప్పి ఆకలి వెప్పి ఆకల్నెప్పి కడుపుల్నెప్పి రా నాయ్‌న్నాయ్‌నా పొద్దువ్తా గేను తం(డీ యిన్ని టీ సుక్కలు మరింకా దరువియ్యి వన్నాడు. 'టీ నీల్లయినా యింకొయ్యడింకొయ్యడు... మెతుక్కి మొగవాసిపోయేను. టీ నీల్లకి తల్లడిల్లి పోత వ్నాము. సోడా సుక్కల కోసం సచ్చిపోతన్నాను. యెదవ బతుకు తం(డీ. యెండి పోయిన బతుకు యెదవ బతుకు బాబూ బండలైపోనాది. బర్దలై పోనాది బాబూ బగవంతుడా తం(డీ నాయిన్నాయ్నా వొక్క పావల సోడా...సోడ సాలు. తం(డీ పావలియ్ సాలు. పావల్పాలు బాబూ"

"ఆకలితో రోదిస్తూ రోదనలో కంపిస్తూ కూలబడి పోయింది సత్తులు. అలా కూలబడిపోయిన సత్తులు వెల్లకిలబడి కొట్టుకుంటున్న బొద్దింకలా వున్నాది. అలా కూలబడిపోయిన సత్తులు కరిగి నీరయిన మైనం ముద్దంలా వున్నాది. అలా కూలబడిపోయిన సత్తులు విరిగిపోయిన పీరం మూటలా వున్నాది.




"ఇంకెల్లు యేడ్సిందాలుగాని లెగు, నా కర్మ గుడి సెటేదయి యిక్కడాగిపోయేన్నేను. నీపాల బడ్డాను. నాకూ దాహవే. మందు దాహం. అద్లేపోతే కీళ్ళు కదలక బండి వడ్డు. ఆ కు(ర లంజికొడుక్కి న్సి(నప్పిగాడెల్లి రొండు గంటల్లయిపోయింది. మందొ(టారా నా



కొడకాని పంపితే యింతదాకా అయిపులేడు. యిద్దోరా అంటే యుగం జేస్తాడు. కొజ్జా నాకొడుకు...యీడెం తకీ మందుకోసవెతుకుతున్నాడో ముండద్దేన్నయినా పక్కలేసుకు తొంగున్నాడో. నీకో పావలాయియ్యడాని క్కాదు. జేబులో దంతా వూడ్సి ఆడి యెదాన్న గొట్టేను. పదకొండయితే కొట్లు మూయించేస్తారు. మావయ్యలు మనుసుల్తిరగ్గాడదంట. దొంగల్దిరగొచ్చు గావాల అయ్యేటయ్యి...శాంతి బ(దతలు గాపాడ్తారంట నిన్ను నీ యింట్లో యెట్టి నీ యింటికీళ్ళు తాళంవెట్టి కాపాడతారంట. యెవడింట్లో ఆడు బుద్దిగా తొంగుంటే యింకీళ్లెందుకో నాకు తెల్లేదు. లెగు యింకెల్లిపో పోలీ సోల్లుగాని రాగ్(లు. దొంగనాకొడుకుల కోసం తిరుగు తారు. ఆల్లేటో యిల్లకెదురొచ్చినట్టు సొటుగ ఆల్లు ఆల్ల పనేదో సక్కపెట్టేస్కుపోతారు. యీ నాకొడుకులు నిన్నూ నన్నూ బొక్కలెట్టి పులుసులో కెవికలు 'మిగల్కండ సెమ్డా లెక్కలాగేస్తారు. యింకియాలకీ కొడుకు రాడు. మందుతేడు. కీళ్ల కదల్వు. బండి బజ్జుంటాది. మరింకెల్లిపో నీక్కాకలేస్తందో. ఆకలేస్తందో దాహవేస్తందో నాకు తెల్దుగాని. కొంపలో సెవం లేసి వట్టేడ్సినందుకయినా పావలా పారేసివోణ్ణి. నాకాడ లేదు. యింక లెగు మరెల్లిపో యింకేం సెప్పకు. నువ్వేడ్సి నన్ను వాగించకు. నువ్ వాక్కు. నువ్వాక్కు యెల్లు తిన్న గెల్లు..." పొట్ట బిగబట్టి నొక్కుకుంటూ బాధనదిమి


## Tourist Services in North India

మా స్వంత డీలక్స్/సూపర్ డీలక్స్ (Video) బస్సులు ఉత్తర భారతదేశ మందలి ముఖ్యమైన చారి(తాత్మక (పాంతములు మరియు పుణ్యక్షే(తములకు ఢిల్లీనగరం, తాజ్‌మహల్, మధుర, బృందావన్, ముస్సోరి, బదరీనాథ్, కేదార్ నాథ్, హరిద్వార్, జైపూర్, సిమ్లా, కాశ్మీర్, శ్రీనగర్, గుల్మార్గ్, పహల్‌గావ్, అమృత్‌సర్, భా(కాడావ్ మరియు చండీఘర్-నిర్ణీత రోజులలో ఢిల్లీ నుంచి బయలుదేరును.

**Available 27,35,50 Seater Super Delux Video Coaches on Contract for Groups. Our receipts are approved for LFC/LTC.**

ఆధునాతన సౌకర్యములతో తెలుగువారిచే (ప(పథమముగా నడుపబడుచున్న భోజన ఫలహారశాల మరియు వి(శాంతి గృహమైన హోటల్ సదరన్ (మా అనుబంధ సంస్థ)లో మీరు ఢిల్లీలో ఉన్నప్పుడు బస చేయవచ్చును.

**(80 Rooms with Attached Bath and Toilets, Halls for Groups. Colour T.V. and Lift With Moderate Tariff)**

వివరములకు :

**SOUTHERN TRAVELS (Regd)**

**Winners of Transworld Gold Medal**

(ఢిల్లీలోని తెలుగువారి ఏకైక వాణిజ్య సంస్థ)

**Arya Samaj Road, Karolbagh,**

**NEW DELHI - 110 005.**

**Phones: 572 2210 (6 Lines)**

**. Madras Office Ph :31553**

SUVARNA

## పాలిటెక్నిక్

A.P. రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి

నాగార్జున సాగర్-కామన్ ఎంట్రన్స్ పరీక్షలకు

## ఒకే శాండ్ విచ్ కోర్సు

రెండు దశాబ్దాలకు పైగా అనుభవము గాంచిన శ్రీ విద్యా విహార్ కాంపిటేటివ్ ఎగ్జామినేషన్స్ బోర్డు వారి ఆధ్వర్యంలో

మీ విజయానికి నూటికి రెండువందలపాళ్ళు అవకాశం

అడ్మిషన్లు: 25-4-86. వివరములకు: కోర్సు ప్రారంభం: 6-5-86

స్థాపితము: 1962 Ph: 32084, 31977

## శ్రీ విద్యా విహార్

(ఆదర్శ గురుకుల విద్యాసంస్థ)

రింగ్ రోడ్, లక్ష్మీనంద నగర్, గుంటూరు-6

PRAGATHI

బాల బాలికలకు వేర్వేరు ఫర్నిష్డ్ హాస్టల్సు

రు.100/- M.O. లేక D.D. పంపి సీటు రిజర్వు చేసుకొనండి!

పెట్టి ఆయాసం తీర్చుకుంటూ నెమ్మదిగా లేచింది సత్తులు.

అలా లేచిన సత్తులు పెను భూతం పీకిన కోడి పెట్టలా వున్నాది. పెనుగాలి బీభత్సానికి లొంగిన చిగురు కొమ్మలా వున్నాది. వుండి...

"మా బ్రతుకుల మీద పడేడ్డానికే సాల్దంలేదు కళ్ళల నీల్లు యింక సెవాల మీద బడేడ్డానికెక్కడ మిగల్తాయిలే"

అన్నాది అని చెట్ల వెనక చీకట్లో కల్సిపోయింది సత్తులు. మబ్బు మాటున దాగిన చంద్రుడు తొంగి సూసేడు. చెట్టు చాటున ఆగిన చంద్రం వొంగి సూసేడు. సూసి ముందుక్కదిలేదు.

రొచ్చుముండ యెంత న్యూసెన్సేసింది. యెంసేస్టే యెంత హేస్టే. ఛీఛీ లంజ. యీ ముండ దగ్గిర పడు కుంటే పెం పక్కలో పడుకున్నట్టుంటుంది కాబోలు. అందుకే దీన్దగ్గిరికెవడూ రాలేదు మూ్రడోజుల్నుంచి. యెవడికి మోజు యీ యెముకలగూడు.

వొళ్ళు జలదరించి వులిక్కిపడి విదిలించుకోబో యేడుగాని చెయ్యి ఆ గుప్పిట్లో బిగుసుకుపోయింది.

"నావబ్బాయ్‌గారూ సూరమ్మని అయిదియ్యండి సాలు."

యిదెవత్తి యిందాకడ్డికాదుగదా...కాదు యిది యెండుచేపలా కాదు, రెండు బోండాల్ని కాసిన యెండు కొబ్బరి చెట్టు. యెండిపోయిన చెట్టుకి బొండాలు... బింకాలు...

"అక్కర్లేదు వొద్దొద్దు."

"ఆ అల్గే అంటారు. మీా రెందుకనొచ్చేరో నాకు తెల్దేటి. రండి బాబూ రండి, నా దగ్గిర జబ్బులేం లేవు. అయిదియ్యండి సాలు. యీా యీది మొత్తాన్కి వాలాడ్డి నేదు. బయవేట్నేదు. రండబ్బాయ్‌గారూ..."

"నేను...నేనిక్కడికొచ్చాదు...వెయ్యొదులు ముందు."


"యిక్కడిక్కాదా మరెక్కడికి అక్కడికామేడల్లోకి అక్కడికీ యిక్కడికీ యేటి తేడా బాబూ! అది బల్సినోల్ల మేడ. ఇది బక్కోల్ల గుడిసె. అంతే బాబూ మీాకేం పర్నేదు. బేపికర్. నాకాడ మంచవున్నాది నులకది. మేల్లో ముండల్దగ్గిర పరుపులుంటాయిగాని నా మంచ మ్మీాద నానుంటే నీకింక పరుపుల్తో పనేటి. యింక తేడాయేటి ఆల్లకీ నాకూ అందరాడోల్ల దగ్గిరుండేదే ఆల్దగ్గిరుంటాది. ఆల్దగ్గిరున్నాదే నా దగ్గిరున్నాది. అంతే నంటావా కాదా. కాదూ కూడదు పరుపే కావాలం టావా అదిగో ఆ పెంకుటిల్లే మార్తమ్మత్తది. అది దాని కాదుంటాయి. రా బాబూ యింకో రొండ్రూపాయిలు పారేత్తే గదీ మంచవూ పరుపూ యిత్తాది. నాకు అయిదియ్యి సాలు."

"నీకాడేటి పైసలే. అయిద్రూపాయి. లా.. నీ మొకానికి." చంద్రం సూరమ్మ సూసేసరికి సత్తులు కనిపించింది నవ్వుతూ. ఆ నవ్వు పండుటాకులు రాల్తు న్నట్టుగా వున్నాది. ఎండుకట్టెలు కాల్తున్నట్టు వున్నాది.

"నాకయితే అద్రూపాయి సాలు."

సూరమ్మ సత్తులు వేపు కత్తుల సూపు సూసింది.

అబూ అబ్రహాం ఎంపిక చేసిన కార్టూను




సత్తులు సూరమ్మమీాద సూపుల శూలాలు విసిరింది.

సత్తులు సూపులో కారమున్నాది, సూరమ్మ సూపులో కోరలున్నాయి.

"నా బేరాన్కడ్డొత్తావంటే సిగ్గులేన్దానా."

"సిగ్గులేన్దాన్నానుగాదే అటుమొన్న నా కాడి కొచ్చినోల్ణి నువ్వెగరేసుకు పోనేదూ. నువ్ జేత్తే వొప్పు నేజ్జేత్తే తప్పునా."

"తప్పులు పట్టే తప్పుడు ముండవి నువ్వేనే. తంపులు పెట్టే తుంటరి లంజివి నువ్వేనే. ఆయాలాడు మోజుండే నాకాడికొచ్చేడే."

"అబ్బో మోజు నీకాడేటున్నాదని మోజడిపోయేదే లప్పానా ఆల్చిప్పా కప్పాయేటే నీ గొప్పా"

"నా కాడేటున్నాదో నా యెంటొచ్చినోన్నే అడగనేక పోనావా"

"అడగడవెందుకే తాటకీ తాటికాయలంతేసున్నా యనేగా నీ మిడిసిపాటు మట్ట గిడసా"

"తెల్సినాది గదా యింకెల్లు యింకెల్లింకెల్లెందు పొల్లకాయ్‌లేలాడేస్కొచ్చీసినావ్‌గాని...రా బాబూ దీన్తో యేటి"

అంటూ సూరమ్మ చంద్రం వేపు తిరిగింది. గబుక్కున సత్తులు చంద్రాన్ని వెనక్కి లాగింది. సూరమ్మ చంద్రంని ముందుకు లాక్కుని గట్టిగా వాటేసుకున్నాది. సత్తులు వెనక్కి లాగడం సూరమ్మ ముందుకి లాక్కోవడం యిద్దరి మధ్యా వూగుతున్న చంద్రం పెండ్యులంలా వున్నాడు. దూరంగా పెంకు టింటిముందు నులకమంచంమీాద పరుపేసి దుడ్డు కర్రతో దుమ్ము దులుపుతున్నాది మార్తమ్మ.

నారీ నారీ నడుమ మురారీ దూది పరుపుమీాద దుడ్డుకర్ర. తానుత్తమ యెదట మధ్యమ యెక్కడో అధమ బావుంది. నేను గట్టిగా ముందు మెత్తగా వెనక...బావుంది. గట్టిగా యెత్తుగా మెత్తగా...వుబ్బుగా బంతులు...యేమానందము భూమీాతలమున...సుఖ మంటే...వీళ్ళిద్దరికీ చెరో అయిద్రూపాయిలు పారేస్తే సరి కావాల్సినవన్నీ టీల్తాగుతారు. అక్కర్లేనవన్నీ సోడాలు గోళీ కొట్టిన సోడాలు బుసబుసా గ్యాస్ పొంగే సో...డా...లు...

మొదట వెచ్చగా పిదప చల్లగా చంద్రం కళ్ళముందు నక్షత్రాలు మెరిసేయి. కళ్ళు చీకట్లు కమ్మి వొళ్ళు మత్తుగా గమ్మత్తుగా నాడులు కుంగి సంధులు వొంగి చల్ల చల్లగా జిగట జిగటగా చీదర చీదరగా శరీరం శీతాకాలం కుండలో నీళ్ళలా వున్నాది. కుండమీాద చెమాయింపులాగ చర్మంమీాద చెమట పట్టి సిగ్గుపడ్డ చంద్రం నీర్సపడిపోయేడు నిస్సత్తువగా నిలబడిపోయేడు.

అలా నిలబడిపోయిన చంద్రం వొడిలిపోయిన వంకాయ్‌లా వున్నాడు. అలా నిలబడిపోయిన చంద్రం గాలితీసిన బుడగలా వున్నాడు. వర్షంలో నానిన పతాకంలా వున్నాడు. యెండిపోయిన తటాకంలా వున్నాడు.

"పొదులే లంజా"

"నువ్వే పొదుదు యీ బాబు నా యెంటే వొత్తాడు"

"అద్దురూపాయి సాలు బాబూ. టీనీల్లైనా తాగు తాను"

"పావలియ్యి సాలు బాబూ మూ్రడోజుల్నించి మెతుకులేదు బాబూ దావత తండ్రీ"

"నానూ అంతే బాబూ దానికి పొద్దుట టీయన్నా పోసేడు నాకదీ నేదు బాబూ పోనీ పావలే యియ్యి బాబూ యెక్కువడగను బాబూ"

"దావత బాబూ"


"ఆకలి తండ్రీ రా బాబూ"

"రా న్నాయి న్నాయ్‌న రా"

"నువ్వేటే మజ్జిని"

"నువ్వేటే రంకుముండా"

"నా్రనంకుముండనేనే. నువ్ పెతివ్రాతవి. పర మేసుడి పెళ్ళానివి పార్వతీ దేవ్వి"




పార్వతి...పార్వతీ...యెంత పస్టేసేవ్...నువ్వే వూ అంటే యీ పెంట యీ ముండల మధ్య యిలాగా... హాయిగా ఆకలా దాహమా చింతలా వంతలా...

"వోలెల్లే"

"వా యెక్కడికెల్తావే"

"నువ్వెల్లవే నేనంపెత్తాను"

"రాయే సూత్తాను యెవత్తడ్డవొత్తాదో."

"యేఁటే యెగుర్తన్నావ్."

"నువ్వేటే పెట్రేగిపోతన్నావ్. రాయే సూత్తాను నీ పెతాపం."

"యేఁటే నువ్జూసేది రాయే."

సూరమ్మ సత్తులు మీదకురికి తల్లో పూలు తెంపేసింది. సత్తులు సూరమ్మ జడట్టుకులాగి సవరం పీకేసింది. సూరమ్మ సత్తులు జుట్టట్టుకున్నాది. సత్తులు సూరమ్మ రైక చింపేసింది. జుత్తు పీకడం, పీక్కుండా ఆపడం, కొంగులాగడం, లాక్కుండా అడ్డడం, రైక చింపడం, చింపకుండా చూడడం, చీర ముడిమీద చేతులెయ్యడం, వేసిన చేతులు తోసెయ్యడం, చీర లెత్తడం, యెత్తిన అంచులు దించడం, అరవడం కరవడం రక్కడం నొక్కడం లాగడం పీకడం గోళ్ళు గుచ్చడం వేళ్ళతో గిచ్చడం.

అలా కలబడ్డ వాళ్ళిద్దరూ పగబట్టిన రేచుల్లా వున్నారు. అలా కలబడ్డ వాళ్ళిద్దరూ పడగెత్తిన తాచుల్లా వున్నారు. కిందబడి మీదబడి అలిసిపోయిన విలిచిపోయిన వాళ్ళ తొడలమధ్య వేళ్ళు, రెప్పల మధ్య నీళ్ళు ఆ కన్నీటికి కర్కశత్వానికి కారణం ఆలోచించే అమ్మల్లారా ఆకలి అవలోకించే అయ్యల్లారా ఆకలి ఆకలి కత్తుల కళ్ళ కత్తులపులి.

ఆకలి కడుపులో కవాతు చేసే రోకలి మెదడులో మెలికలు తిరిగే పులి. కడగళ్ళ వెగళ్ళ మధ్య ఆ కళ్ళు ఆకళ్ళు. ఆ కళ్ళు వర్షించే మేఘాలు. ఆ కళ్ళు గాండ్రించే వ్యాఘ్రాలు.

యింక లాగించెయ్యడం మంచిది. వెంటనే జండా యెత్తెయ్యకపోతే జనం మూగి గుర్తుపట్టినా పోలీసులొచ్చి పట్టుకున్నా ప్రమాదం. పరువు బజారెక్కుతుంది. పద పద. నడు...కదులు...వాళ్ళకి చెరో అయిదూ... అయింది చాలు. అదెందుకు బొక్క చావనియ్ ముండల్ని తమ్నుకు చావనియ్ హుండీలో వేస్తే పుణ్యం దక్కుతుంది. ఖర్చు పెట్టుకుంటే పురుషార్థం. గండం గడిచి గట్టెక్కిన వాడిలా నడుస్తున్నాడు చంద్రం. మలుపు తిరిగే సరికి సందులో పోలీసులు.

సందులో వున్న పోలీసులు గొంతులో దిగిన చేప ముళ్ళలా వున్నారు. ఆగిన మోటార్ బైక్ మీద ఆగని తొందరలో యస్సై ఆ పక్కనే నిలబడి వున్నా కలబడుతున్నట్టు కదుల్తున్న హెడ్.

అధికార దుర్వినియోగం, దౌర్జన్యం అంటూ సొల్లు కబుర్లు చెబుతారుగాని పోలీసోడు లేకుండా పరిపాలనెవ డ్చెయ్యగల్డుసార్. యింగ్లీసోడు చెయ్యగల్గేడా. కాంగ్రిసోడు సేసేడా. యస్టీవోడు సేస్తాడా! అయన్నీ ప్రెజల కోసం సార్. బోదలన్నీ ఆళ్ళకీ బ్రోతల్సన్నీ మనకీని. మీరేం వర్రీ అవకండ్సార్. అంతా సెట్లయ్‌పోద్ది. మనంగాన్లేకపోతే యీ జెయిళ్ళూ కోర్టులూ ప్లీడర్లూ ప్లీడర్ గుమాస్తాలు జడ్జీలూ తెల్ల పంట్లాలూ నల్లకోటూ యియన్నీ యెవడొచ్చినా మనకేందోకాలేద్సార్.

అంతే అంతే అంతేనోయ్ కరెక్ట్‌గా చెప్పేవ్... యేయ్ యిలారా యెవర్నువ్ యి...లా...రా...

చంద్రం దగ్గిరగా కదిలి తలొంచుకు నిలబడ్డాడు.

అలా నిలబడ్డ చంద్రం వర్షంలో వొణుకుతున్న కోడిపెట్టలా వున్నాడు. అలా నిలబడ్డ చంద్రం వొడ్డున పడి కొట్టుకుంటున్న జల్ల పిల్లలా వున్నాడు.

"అక్కడ నిలబడు. నీ సంగత్తర్వాత చూస్తాను... ముందు యేరయ్యా వీళ్ళు. స్కాండల్స్. యింకారారేం. నువ్వీ బండి మీదెళ్ళి పని చూసుకొచ్చెయ్ మాంఛి పిటపిటలాడే పిల్లల్ని చూడు. నలుగురయినా వుండాలట.

యేకంపినీ అదీ వెధవది యీ పేర్లు గుర్తుండి చావ్వు బయల్దేరు తొందరగా."

"నాకు మోటార్ బైక్ డ్రైవింగ్ తెలీస్సార్. సారీ సార్."

సరిపోయింది. అయితే నేనే వెళ్తాను. వాళ్ళేం వెలగబెడ్తున్నారో నువ్వీడి సంగతి చూడు.

అలా అన్న యస్సై దర్పంగానేకాక దగుల్బాజీగానూ వున్నాడు. అలా అన్న యస్సై గర్వంగానేగాక కోడిపిల్లల్ని కొట్టేసే గెద్దలా వున్నాడు. ఆ పక్కనే వున్న హెడ్ క్రౌర్యం తెల్సిన పులిపక్కన జిత్తులు నిండిన నక్కలా వున్నాడు. ఆ పక్కనే వున్న హెడ్ కాటేసే కాలనాగుకి విషపు కోరలా గీరగా వున్నాడు.

"వీడి సంగతి చూడు నేవెళ్తా యీపాటికే గురుడు గంతులేస్తుంటాడు" అని మోటర్ బైక్ మీద యస్సై వెళ్ళింతర్వాత తన పేరు, తండ్రిపేరు, వీధిపేరు, పేటపేరు చదివిన చదువు, వొచ్చిన వయసు వగైరా హెడ్‌గార్కి విన్నవించేడు.

"యెక్కణ్ణించొస్తున్నావ్రా నాయనా అంటే ఫ్రెండ్‌డింట్నించా. యిప్పుడేం ఫ్రెందు తాటి చెట్టెందుకెక్కేవ్రా అంటే దూడ గడ్డికోసమన్నాట్ట వెనకటి కెవడో. చూస్తే దొంగోళ్ళా లేవు. అయితే మాత్రమెక్కడికి పోతావ్‌లే. అయిదు నిమిషాలు చాలు నిన్ను పట్టెయ్యడానికి. ఫ్రెండింట్నించో, రండింట్నించో, రంకుముండింట్నించో...సరేలే యిప్పుడ్నీస్తి కెళ్ళి బొక్కలడేసేటైం లేదు. జేబులెంతున్నాది యిలారా...అమ్మయ్య బాగానే పోగేసేవే నోట్లు... పేంట్లో యెంత దాసేవ్ యిలా దిరుగు ఛన్నియ్యమ్మ యిదేంట్రానాయ్‌నా జిగట యెక్కడంటించుకున్నావ్‌రా యెవత్తంటించింది సెగా తెల్లదయితే పర్వాలేదు పచ్చది మాత్రం ప్రెమాదం డాక్టుకి సూపించుకో తిన్నగింటికెల్లిపుడు అర్థమయ్యిందా!"

అంతలో వచ్చిన యస్సైని చూసి సెల్యూట్‌చేసి అడిగేడు హెడ్ కానిస్టేబుల్.

"యేవయ్యింది సార్!"

"సెట్లయిపోయింది. వీడి సంగతేవయింది"

"సెట్లయిపోయింది సార్"

చంద్రం నడుస్తున్నాడు విషాదంగా నవ్వుకుంటూ. ఆ నవ్వు విరిగిపోయిన వెన్నెల్లా వున్నాది. ఆ నవ్వు పగిలిపోయిన పాల పాత్రలా వున్నాది.

కామ తాపాను తాపమా దాహమా యేదో వొకటి.. యింతకీ అది తీరినట్టా తీరనట్టా.

నింగి నీరు, నేల గాలి నిప్పు నువ్వయినా చెప్పు యీ చిక్కుముడి విప్పు.

చంద్రం నడుస్తున్నాడు.

సత్తులు సూరమ్మ కన్నీట్లో తడుస్తున్నారు. గుండెల్లో ముళ్ళు బతుకుల్లో ముళ్ళు నింగిలో చంద్రుడు పాచిపట్టిన ప్రజాస్వామ్యంలా వున్నాడు. నేల మీద యీదేశం నాచుపట్టిన చందమామలా వున్నాది.